# ముందుకా? వెనక్కా?

రచన:
శ్రీ ఎన్. వి. రమణ.

'ప్రాయపు శేవాలు కనులదానా వయ్యారి హంస నడక దానా'

'ఎవరివో నీ వెవరివో'

ఇటువంటి సినిమాపాటలు కాలేజీలకు వెళ్ళేనేటి విద్యార్థులు, విద్యార్థినులు వింటూనే ఉంటారు.

మనసి కాదని మౌనముగా తలవంచుకొని వెళ్ళిపోయేరా! సరేసరి, లేకపోతే ఆ అమ్మాయి ఇల్లు ఆ భగవంతునికే తెలియాలి. ఇంటివరకు వెంటపడుతూనే ఉంటారు విద్యార్థులు.

ఎలాగో కాలేజీకి వెళ్ళిపోయేరంటే అక్కడ కూడ అంత రక్షణ వీళ్ళకి కనపడలేదు. కొందరు లెక్చరర్స్ కూడ విద్యార్థినులను తమ బిడ్డలుగా భావించుకొనుట మర్చిపోయి వాళ్ళవైపు చూపులు విసురుతూ ఉంటారు. పోనీ! ప్రిన్సిపాల్‌తో చెప్దామంటే ఆయనకూడ విద్యార్థులకు భయపడి ఎటూ తీర్పు చెప్పలేరు. కొంచెము స్ట్రిక్ట్‌గా ఉండి, అల్లరిచేసే విద్యార్థులను శిక్షించి కొంచెము గట్టిగా మందలించడమో, లేదా చిన్న పనిష్మెంటు యివ్వడమో చేసేరా ఇంక సమ్మెలు, నిరాహార దీక్షలు ప్రారంభిస్తారు.

ఇక అర్థంగాని లెసన్స్ చెప్పుకుందామని ఏ లెక్చరర్స్ యింటికైనా వెళ్ళినట్లయితే ఆ అమ్మాయి పేరు, అతని పేరు స్టాఫ్ రూమ్ గోడలమీద కెక్కి కూర్చుంటాయి.

అలా పుకార్లు పుట్టించే సి. ఐ. డి. లు కూడ ఉంటారు. లెక్చరర్స్‌లో కూడ మంచివారు లేకపోలేదు. రాని పాఠాలను పదే పదిసార్లు బోధిస్తూ పిల్లలతో పిల్లలై మసిలేవారు ఉన్నారు.

ఇంక సిటీ బస్సులలోను, సినిమాలలోను అయితే ఇంక చెప్పక్కర్లేదు. ఆడవాళ్ళ ప్రక్కనే, వెనుకనే నిలబడి, జోకులు విసరటం, అశ్లీలాలు మాట్లాడడం మొదలు పెడతారు. కండక్టరైనా ఎవరైనా మందలిస్తే ఇంక అచ్చట పెద్ద అల్లరిచేసి బస్సు ఆపినంత పని చేస్తారు.

ఇంక సినిమా హాలుకి ఒక పదిమంది గ్రూప్‌గా వచ్చి చప్పట్లు వాయించడము ఈలలు వేయడం, ముందు కుర్చీలపై కాళ్లువేసి లయవేయడం అలాటి హంగామా అంతా చేస్తు సినిమా ఎవ్వరిని చూడకుండ అల్లరి చేస్తారు.

మరొక తరహావారు కూడ ఉన్నారు. వారు సిస్టర్ ఒకసారి మీ ఇంగ్లీషు నోట్సు యిస్తారా, అని అడిగి తీసుకొని వెళ్ళి మరల తిరిగి ఇచ్చేటప్పుడు 'ప్రియమైన సా ప్రేయసీ రావా' అంటూ అందులో ఒక ప్రేమ లేఖ వ్రాసి పెట్టి భద్రంగా అప్పజెప్పి అందిస్తారు. చదువుకొనుటకు పుస్తకం దీస్తే అందులో ఉన్న కవరులోని సారాంశము ఇది, సిస్టర్ అని పిలుస్తూ అందులో ఈ విధమైన ఉద్దేశ్యమును తెలియపరచుట ఏమిటో అంతుపట్టదు.

అందరు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారా! అంటే లేదు. కొందరు కష్టపడి చదివి పైకివచ్చేవారు ఉన్నారు.

ఈవిధంగా పెళ్ళికాని వారు చిలిపిగా పెంకితనంగా అల్లరి చేస్తున్నారంటే, పెళ్ళి అయి సంసారాలు చేస్తున్న వారు కూడ కొందరున్నారు.

ఒకరోజు నేను సెలవుగదా అని ఇంట్లోనే ఉండే అవకాశం కలిగింది. గదిలో పేపరు చూస్తున్నాను. ఇంతలో మా పక్కింటి పిన్నిగారు వచ్చి ఏమండీ; అనసూయమ్మగారు 'శ్రీరామనవమి ఉత్సవాలు' సెంటర్‌లో చేస్తున్నారుట, వెళదామా అంటూ మా ఒదినను పిలిచేరు.

"ఆ ఏం! ఉత్సవాలో పాడో, నా తలకాయ' ఆ జనంలో గొప్ప అల్లరనుకుండీ! మనల్ని చూడనిస్తారా ఏమిటి, ఊర్లో ఉన్న అల్లరి మూకంతా అక్కడే ఉంటారు. క్రిందటేడు సరక పోయి దేవీ నవరాత్రి ఉత్సవాలకు వెళ్ళేము నేను మాతోడికోడలును. ఆ రోజు రికార్డింగ్ డాన్సులు ఒక్కటే త్రొక్కుడే. ఆడవారికి ప్రత్యేకస్థలము ఏర్పాటుచేసేరు లెండి, కాని ఏం!లాభము. మగవారు కూడ ఆ పక్కకివచ్చి కూర్చుండి పోయి అల్లరిచేస్తు ఇంక చూడనివ్వటంలేదు' కరెంటుపోయిందా! సరే సరి. అంటూ ఒక అరగంట తన అనుభవాలను ఏకరవుపెట్టింది మా ఒదిన.

అయితే కేవలం ఈలాటి పరిస్థితులు రావటానికి కారణము ఒక్క మగవారే కారణము కాదు. దీనికి స్త్రీలు కూడ బాధ్యులై ఉన్నారు.

నవ నాగరికత పేరుతో వనితామణులు అత్యాధునిక ఫ్యాషన్ లను అవలంబిస్తూ ఏ సినిమాలో హీరోయిన్ ఎలా ముడివేస్తే అలా వేసుకొంటూ, వాళ్లు ఏవిధంగా డ్రస్ చేసుకున్నారో అలా వీళ్లు వేసుకొంటూ వికృతంగా అలంకరించుకుంటూ మగనీయ దృష్టి తమపైపడి వెక్కిరించే పరిస్థితులలో ఉంటున్నారు.

కొందరు మధ్యతరగతి పిల్లలు గత్యంతరము లేక ఆర్థికపరిస్థితులవల్ల ఏ ఆఫీసులోనైన ఉద్యోగము చేస్తుంటారు. ఆ ఉద్యోగంలో కూడ చుక్కెదురే. ఏమోయ్! రామారావు, మీ సెక్షన్‌లో పనిచేస్తున్న క్రొత్త వచ్చిన రాధారాణి ఎలా పనిచేస్తున్నదోయ్!

# ఫలించని ప్రేమ

రచన:
శ్రీ కె. నూరిబాబు.

పరీక్షలైపోయిన వెంటనే పెట్టె బెడ్డింగు సర్దుకొని మా వూరికి బయలుదేరాను. మా వూరిలో మనుష్యులు, అక్కడ వాతావరణం, గడపవలసినరోజులు నా మస్తిష్కంలో మెలుగుతూ వుంటూండగా, ఎంత త్వరగా రైల్వేస్టేషన్ చేరుకుందామా అని నా మనస్సు ఉవ్విళ్లూరుచున్నది. సరిగ్గా 9-45 నిమిషములకు మావూరి ట్రయిన్ వుంది. నేను నాసరంజామాతో 9-30 నిముషములకల్లా స్టేషన్ చేరుకున్నాను. టిక్కట్టుకొని ప్లాట్ ఫారమ్‌మీదకు వచ్చి రైలు గురించి చంద్రునికోసం చకోరంలా నిరీస్తున్నాను. ఇంతలో నేనొచ్చేశానోయి అనుకుంటూ పెద్దకూతతో రైలు ప్లాట్ ఫారమ్ మీదకువచ్చి ఆగింది. మెల్లగా నాపెట్టె బెడ్డింగుతో సహా ఒక థర్డ్ క్లాస్ కంపార్టుమెంటులో చోటు చేసుకునికూర్చున్నాను. చిన్నకూతలో రైలు 'ఎందుకొచ్చిన బాధరా భగవంతుడా' అన్నట్లుగా కదిలింది. అసలు రైల్లో ఏం తోచదనే నేను రెండుమూడు వీక్లీలు నాతోపాటు తీసుకొచ్చాను. అవేగదా ప్రయాణాలలో మనకు ప్రాణమిత్రులు. మెల్లగా ఒక పుస్తకం తీసి చదవడానికుపక్రమించాను. వెంటనే నా కళ్లు జిగేలు మన్నాయి, నా ఎదురుగుండా ఒక అందమైన అమ్మాయి కూర్చుని నా వైపే చూస్తూంది. ఆ అమ్మాయి కట్టిన నీలం రంగు చీర మీద చిన్నచిన్న పువ్వులు తళతళ మెరుస్తున్నాయి. కోలముఖంతో బంగారు బొమ్మలా వుందా అమ్మాయి. ఆ అమ్మాయి రెండుజాడలలో ఒకటి ముందుకు పడవేసి వుంది. మెడలో ఒంటి పేట గొలుసు ఆ అమ్మాయి అందాన్ని మరింత ద్విగుణీకృతం చేస్తూంది. అదే పనిగా నావైపు కన్నార్పకుండా చూస్తూంది. ఆ అమ్మాయి ప్రక్కన ఒక వయసుచెల్లిన పెద్ద మనిషి కూర్చున్నాడు. బహూశా ఆ అమ్మాయి తండ్రో, బంధువో అయి వుండొచ్చని నా నమ్మకము. నా వైపునుంచి ఆ అమ్మాయి చూపు మరల్చలేదు. అసలెవరైనా అమ్మాయిలు నావైపు చూసినపుడు నేను కూడా ఆ అమ్మాయి కళ్లల్లోకి ఆమె చూపు మరల్చేవరకూ చూడ్డం నాకలవాటయి పోయింది. ఎంతసేపు అలా చూసినా ఆ అమ్మాయి చూపులోని భావం నా కర్థం కాలేదు. ఏమిట్రా యీ అమ్మాయి నా వైపలా చూస్తూంది? కనీసం చూపుతోనైనా తన భావం తెలుపదేమి? అసలు భగవంతుడు మనకు కళ్లను ప్రసాదించడానికి కారణం యిలాంటి సమయాల్లో యువతీ యువకులు తమ భావాలను కళ్ళతో చెప్పుకొనేందుకే ఎందుచేతనంటే వారికి నోటితో చెప్పుకొనే ధైర్యాలుండవు. ఆ చూపుకు భావమేమై యుంటుంది. కొంపతీసి ఆ అమ్మాయి నన్నుగాని ప్రేమించిందా! అయినా అంత అదృష్టమా నాకు ఒక్కసారి ఒళ్ళు జలదరించినట్లయ్యింది. భలే కోపం కూడా వచ్చిందా అమ్మాయి మీద. ఇంతసేపు చూస్తూ ఏ విధంగాను తన మనస్సులో వుద్దేశ్యంగురించి నాకు సైగ చేయదేమి? మెల్లగా నేనే ధైర్యంచేస్తూ 'ఇలారా' అన్నట్టునా తలవూపాను. కానీ ఆ అమ్మాయిలో చలనం లేదు. కనీసం నేచేసిన సంజ్ఞ ఆమె గమనించినట్లుగా ఆమె ముఖంలో భావాలేమీ కనిపించ లేదు. నాకు చాలా ఆశ్చర్యం వేసింది మరలా రమ్మన్నట్టుగా తలవూపాను, అబ్బే! అసలా అమ్మాయి గమనించినట్లుగా లేదు. ఛ! ఏమిట్రా ఈ అమ్మాయి నాకు భలేగా తయారయ్యింది. ఒకవేళ నన్ను ఫూల్‌ని చెయ్యదుగదా? ఎంత ప్రయత్నించినా ఆ అమ్మాయి చూపులోని భావం గ్రహించలేక పోయాను.

ఇంతలో ఏదో స్టేషన్ వచ్చింది గాబోలు రైలు మెల్లగా ఆగింది. వెంటనే ఆ అమ్మాయి ప్రక్కనున్న పెద్దమనిషి లేవటంతో ఇదీ వారు దిగవలసిన వూరనుకున్నాను. ఆ పెద్ద మనిషి ఆ అమ్మాయి చేయిపట్టుకొని లేవదీసి 'ఇటువైపమ్మా త్రోవ' అంటూ మెల్లగా నడిపిస్తున్నాడు.

ఆ అమ్మాయి తడుముకుంటూ నడుస్తూంది, నా కనుమానంవేసి ఆ పెద్దమనిషిని అడుగగా ఆయన, 'అమ్మాయికి కళ్లు కనిపించవండి'

అని తపీమని సమాధానం చెప్పాడు. అయితే మరి నాకు కళ్ళు కనిపించలేదు.

---

అంటూ తనతోటి గుమాస్తాను అడుగుతూ అఁపోనిద్దూ ఆడవాళ్లకి ఉద్యోగాలేమిటి పనిరాదు పాడురాదు మనతో సమానంగా ఉద్యోగాలకి,దిగబడతారో అంటూ లెక్చరే ముగించాడు గిరీశం. ఇంతకీ ఆ పిల్ల అసలు తనతో సరదాగా మాటాడలేదని. ఇలా ఉంటున్నాయి ఆఫీసులు.

మన సమాజంలో స్త్రీ విద్య, స్త్రీ స్వాతంత్ర్యము అంటూనే. నాగరికత అను పేరుతో ముందుకు పోతున్నామో, వెనుకకు వెళ్ళిపోతున్నామో అన్నది ప్రశ్నగానే మిగిలిపోయింది.